క్లుప్తంగా

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి



సి.బెళగల్ గ్రంథాలయాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా అధికారి ప్రకాష్

సి.బెళగల్: గ్రంథాలయాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ అధికారి ప్రకాష్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఉద్యోగుల విధులను, పాఠకుల సంఖ్యను పరిశీలించిన ఆయన వేసవి విజ్ఞాన శిబిరాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. పోటీ పరీక్షల అవసరమైన పుస్తకాలు సైతం గ్రంథాలయాల్ల అందుబాటులో ఉన్నాయని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు



ముడుమాల సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాముడు

సి.బెళగల్: సచివాలయాల ఉద్యోగులు సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవని ఎంపీడీఓ రాముడు హెచ్చరించారు. మండలంలోని పోలకల్, ముడుమాల, కొండాపురం, సంగాల, చింతమానుపల్లె గ్రామాల్లోని సచివాలయాలను మంగళవారం ఎంపీడీఓ తనిఖీ చేశారు. ఉదయం 10:46 గంటలకే పోలకల్ ఒకటవ సచివాలయాన్ని చేరుకోగా కొందరు విధులకు ఆలస్యంగా రావడంతో పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. వీఆర్వో మద్దిలేటి సచివాలయంలో విధులకు హాజరు కావడంలేదని, బయోమెట్రిక్‌లో హాజరు సైతం నమోదు చేయడంలేదని గుర్తించి ఎంపీడీ నోటీసులు సిద్ధం చేయాలని సచివాలయ కార్యదర్శిని ఆదేశించారు. అదేవిధంగా ముడుమాల సచివాలయంలో ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీసిన ఎంపీడీఓ ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొండాపురం సచివాలయాన్ని తనిఖీ చేసి విధులపట్ల నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు.

పింఛన్ల పంపిణీ సకాలంలో పూర్తి చేయండి

ఓర్వకల్లు: వలంటీర్లు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీఓ శివనాగప్రసాద్ ఆదేశించారు. ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఈ నెల 31న ట్రెజరీలలో నగదు డ్రా చేసుకొని వలంటీర్లకు అప్పగించాలని సూచించారు. సదరు వలంటీర్లు పారదర్శకంగా జూన్ 1 నుంచి 5వ తేదీలోగ లబ్ధిదారులకు చేరవేయాలన్నారు. తొలి రెండు రోజుల్లోనే 95 శాతం పంపిణీ చేయడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. లబ్ధిదారులకు పంపిణీ చేయని పింఛన్ సొమ్మును 10వ తేదీలోపు అప్పగించాలని ఆయన సూచించారు.

ఉపాధి కూలీలకు అన్ని సదుపాయాలు



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీఓ

గడివేముల: గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఏపీఓ వెంకట రమణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చిందుకూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన తనిఖీ చేసి మస్టర్లను పరిశీలించారు. ఏపీఓ మాట్లాడుతూ పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. రైతులకు ఉపయోగపడే పనులు మాత్రమే చేయాలన్నారు. కూలీలు నిర్ణయించిన కొలతల ప్రకారం పనులు చేసే గరిష్ట వేతనం పొందాలని సూచించారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



చిన్నారులతో మాట్లాడుతున్న డాక్టర్ తేజస్వినీ

గడివేముల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజిషియ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తేజస్విని తెలిపారు. మండల పరిధిలోని కొరటమద్ది గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సచివాలయం ఆవరణలో ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం గ్రామంలో మంచానికే పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు.

ప్రజల ప్రాణాలకు భద్రత !

- సకాలంలో అందుతున్న వైద్యసేవలు
- 108, 104 సేవలు విస్తృతం
- ఊపిరిపోస్తున్న అంబులెన్స్ సిబ్బంది
- మారుమూల పల్లెలకూ విస్తరించిన వైనం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



గడివేములలో మంచానికే పరిమితమైన బాలున్ని పరిశీలిస్తున్న వైద్యాధికారిణి జబీనా (ఫైల్)



గడివేముల 108 అంబులెన్స్ వద్ద సిబ్బంది

గడివేముల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వైద్యరంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. ప్రాణాలకు ఊపిరిపోస్తున్న అంబులెన్స్ వ్యవస్థకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్వ వైభవం తెచ్చారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలోనే తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తూ అందరికీ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకించి ఆరోగ్యశ్రీని పరిధిని పెంచి సేవలు విస్తరించారు. మండలానికి ఓ కొత్త అంబులెన్స్ ఏర్పాటు చేసి 2020 జూలై ఒకటవ తేదీన విజయవాడలో ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆపదలో ఉన్న వారికి మేమున్నామంటూ భరోసా ఇచ్చే 108 అంబులెన్స్‌తో పాటు పల్లె ప్రజలకు వైద్యం అందించడానికి మండలానికో 104 వాహనం అందుబాటులోకి వచ్చాయి. అత్యాధునిక వైద్య సదుపాయాలతో పాటు, రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా చిన్నారుల కోసం నియోనేటల్ కేర్ అంబులెన్స్‌లు సైతం రావడంతో మాతశిశు సంరక్షణకు చర్యలు చేపట్టారు. ఏదైన అనారోగ్యం వస్తే ఆసుపత్రులకు వెళ్లేందుకు ఏదో ఒక వాహనాన్ని ఉపయోగించుకోవాల్సి వచ్చేది. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించేందుకు సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి 108, 104 ప్రారంభించడం చరిత్రలో మరువని ఘట్టంగా నిలిచింది. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం అందరి మన్ననలు పొందతుంది. అంబులెన్స్‌లు గత టీడీపీ పాలనలో మరుగున పడిపోయాయి.

104 అంబులెన్స్‌లో అన్ని రకాల సేవలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 104 వాహనం వైద్యసేవలకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్, స్పైన్‌బోర్డు, స్కూప్ స్ట్రెచర్, వీల్‌చైర్, బ్యాగ్ మాస్క్, మల్టీ పారామానిటర్ వంటి అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో దీర్ఘకాలిక రోగాల బారిన, మంచాన పడినవారికి ఇంటివద్దకే వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నారు. మండలంలో గ్రామానికి ఒకరోజు వెళ్లి వైద్యపరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నారు. ముఖ్యంగా 104 వాహనం వద్ద బీపీ, మలేరియా, టీబీ, లెప్రసీ నివారణ, షుగర్ వంటి రోగాలకు వైద్య సేవలు అందిస్తున్నారు. నెలలో ప్రతి గ్రామానికి రెండుసార్లు వెళ్లే విధంగా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని రూపొందించారు అధికారులు. మంచానికే పరిమితమైన రోగులను ఇంటి వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు, సలహాలిస్తూ మందులను పంపిణీ చేస్తున్నారు.

ప్రతి పల్లెకు 104 సేవలు



మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి 104 అంబులెన్స్ ద్వారా సేవలు అందిస్తున్నాం. అన్ని గ్రామాలలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తున్నాం. నూతనంగా ఏర్పాటు చేసని 104లో ప్రభుత్వం అత్యాధునిక పరికరాలతో పాటు, సకల సౌకర్యాలు ఏర్పాటు చేసింది. గ్రామల్లో ఏర్పాటు చేస్తున్న వైద్యశిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది.

–డాక్టర్ మొల్లా జబీన్, గడివేముల

ప్రతి నెలా ఉచితంగా మందులు అందిస్తున్నారు



ప్రతి నెలా మా ఊరికి 104 అంబులెన్స్ వస్తుంది. అంబులెన్స్ వచ్చే ముందురోజు మా గ్రామంలో ఆశా వర్కర్లు ఇంటి వద్దకు వచ్చి చెబుతారు. నాకు బీపీ సంబంధించిన వైద్య పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు ఉచితంగా ఇస్తున్నారు. మందులు ఇస్తుండటంతో చాలా సంతోషంగా ఉంది. పేద వారికి ఇన్నీ చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణ పడి ఉంటాం.

–నాగన్న, బూజునూరు గ్రామం

వైద్య సేవలు అభినందనీయం



ప్రలకు అన్నివిదాలా అందజేస్తున్న వైద్య సేవలు అభినందనీయం. ఇంటి ముంగిటకే వైద్యసేవలను అందించేదుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న చర్యలు అభినందనీయం. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం సేవలు అమోఘం. మంచానికి పరిమితమైన వారికి మంచి వైద్యసేవలు అందజేస్తున్నారు. సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు.

–హైమావతి, వైస్ ఎంపీపీ, బూజునూరు

ప్రభుత్వ భూములను కాపాడండి

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలం గార్గేయపురం గ్రామానికి చెందిన రూకల రాముడు, ఆర్ మోజేష్ అనే వ్యక్తులు ప్రభుత్వ భూముల్లో అనుభవంలో ఉన్నట్లు ఆన్‌లైన్‌లో రికార్డులు మార్చుకుని ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులకు ధారాదత్తం చేస్తున్నారని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవిశాస్త్రీ, ఎరుకల రాజు, రమేష్‌బాబు, శాంతికుమార్, గార్గేయపురం గ్రామస్తులు ఆర్ ఉదయ్ కుమార్, ఎన్ అనీల్‌కుమార్‌లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజనకు ఫిర్యాదు చేశారు. గార్గేయపురం పొలిమేరలో సర్వే నంబర్ 624లో నాలుగు ఎకరాలు, మరో నాలుగు ఎకరాలు, భార్య ఆర్ దేవమ్మ పేరతో పూడూరు పొలిమేరలో సర్వే నంబర్ 223/1సీలో 2 ఎకరాలు ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఇదే సర్వే నంబర్‌లో ఇతని కుటుంబ సభ్యుల పేరుతో 12 ఎకరాలు ఉందని, మరో సర్వే నంబర్ 563/బీలో ప్రభుత్వ భూమిని అక్రమంగా గత మూడు సంవత్సరాల క్రితం సాగుచేసుకుని, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అమ్మడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే గార్గేయపురం డంప్‌యార్డు దగ్గర ఉన్న పొలాన్ని కూడా రాజశేఖర్ అనే అతని కుటుంబ సభ్యుల పేర్లతో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు.

రోడ్డుపై గుంతలను పూడ్చండి

పాణ్యం: పాణ్యం సర్వీస్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు నిరసన తెలిపారు. పాణ్యంలోని కేఆర్ఆర్ స్కూల్, పాత చందమామ హోటల్, ఈద్గా వద్ద గుంతలు భారీగా ఉన్నాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. హైవే అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాలను ఉధ్రుతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్, కెజే. శ్రీనివాసరావు, గోవిందు, వెంకట్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇంటిస్థలాలు మంజూరు చేస్తాం

- పిడుగుపాటుకు గురైన బాలుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని

గడివేముల: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన గడివేములలో ఎస్టీ కాలనీలో పిడుగు పాటుకు గురైన అనిరూద్ బాలుడు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలు మంజూరుతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు స్థానిక సచివాలయంలో ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. పిడుగు పాటుకు గురైన బాలుడి కుటుంబానికి రూ.20వేలు అందజేశారు. త్వరలోనే స్థానిక ఎస్సార్బీసీ కాలనీలో ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు వంగాల మహేశ్వరరెడ్డి, తలారి మద్దమ్మ, ఉప సర్పంచ్ తలారి బాలచెన్ని, తహసీల్దార్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం నాగేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధిక రేట్లకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు



విత్తన పాకెట్లను పరిశీలిస్తున్న ఏఓ రవిప్రకాష్

కోడుమూరు రూరల్ : రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక రేట్లకు విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే అలాంటి దుకాణాల సీజ్ లైసెన్సులు రద్దు చేసి చేస్తామని మండల వ్యవసాయాధికారి రవి ప్రకాష్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల దుకాణాలను ఏఓ రవిప్రకాష్ తనిఖీ చేసి రికార్డులను, విత్తనాల స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రతి దుకాణదారుడు వ్యవసాయ శాఖ నిర్ణయించిన ధరలకే విత్తనాలను, ఎరువులను విక్రయించాలని సూచించారు. కొనుగోళ్లకు సంబంధించిన రసీదులను రైతులకు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. దుకాణదారులు విత్తనాలు, ఎరువుల అమ్మకాలకు సంబంధించిన స్టాక్ రిజిష్టర్లను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఎరువులు, విత్తనాలు ఆయా రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ సూచించారు.

రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శివశంకర్‌నాయక్

సి.బెళగల్: జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకం కింద చేపట్టిన రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని, రైతులు సహకరించాలని తహసీల్దార్ శివశంకర్ నాయక్ సూచించారు. మండల పరిధిలోని బురాన్‌దొడ్డి గ్రామ సచివాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సరళ భూముల సర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించింది. తహసీల్దార్ మాట్లాడుతూ భూముల రీ సర్వేతో భావితరాలకు సమస్యలు లేకుండా ఉంటుందన్నారు. ప్రతిరోజు సర్వే చేసే భూముల వివరాలను సంబంధిత ముందస్తుగా తెలియజేయడం జరుగుతుందని, రైతులు తమ భూముల దగ్గరకు చేరుకుని వివరాలను సర్వే బృందాలకు తెలుపాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సందీప్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాకారం

- ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్
- సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగనన్న పాలన
- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మాట్లాడుతున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, పార్టీ శ్రేణులు

కర్నూలు (న్యూటౌన్): మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాకారమైందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరం, స్టాంటన్‌పురంలోని వైఎస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా వేడుకలు ఆ పార్టీ శ్రేణులు వేడుకలు చేసుకున్నారు. ముందుగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేశారు. ఒకరినొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి.. పోయాయి.. ఎందరో ముఖ్యమంత్రులు వచ్చారు.. వెళ్లారన్నారు. అయితే గత చరిత్రలను తిరగరాసి జాతిపిత మహాత్మాగాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసి కొత్త చరిత్రకు నాంది పలికారని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా సేవల్లో కొత్త ఒరవడి సృష్టించారన్నారు. రేషన్‌కార్డు మొదలుకొని సామాజిక పింఛన్‌ల వరకూ కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందజేస్తూ అందరి ప్రభుత్వంగా పేరు గాంచిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్లపాలనలో లెక్కలేనన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేదల ముఖాల్లో చిరునవ్వు చిందేలా సీఎం చేశారని అన్నారు. రాష్ట్రంలో 30లక్షల మంది పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు అందజేశారని, ప్రత్యేకించి అమరావతిలోనే 50వేల మందికి ఇళ్ల పట్టాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ఇంటి వద్దకే డాక్టర్లు వచ్చి పరీక్షించి వైద్య చికిత్సలు అందిస్తున్నారని వివరించారు.

చంద్రబాబుకు మెమోరీ లాస్....

టీడీపీ అధినేత చంద్రబాబు మరోమారు ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఇందుకు మహానాడును వేదికగా మార్చుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ విమర్శించారు. చంద్రబాబుకు వయసు మీదపడిందని, మెమోరీ లాస్ అయినట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. పేదలందరినీ ధనవంతులు చేస్తామని చంద్రబాబు మహానాడులో ప్రకటించడం విడ్డూరంగా ఉందని, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి ఏం చేశారని నిలదీశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన విషయం ఇంకా ఎవరూ మరిచిపోలేదని విషయాన్ని గుర్తించుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఎన్నికుతంత్రాలు పన్నినా బాబు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకుంటుందని, మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలన అందిస్తారని తెలిపారు. సమావేశంలో డీవీఎంసీ సభ్యులు రవిశాస్త్రీ, ఎంపీపీ బొంతల మునెప్ప, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ వినయ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలకృష్ణ, విద్యాసాగర్, మాజీ మండల ఉపాధ్యక్షులు వాసు, సచివాలయ కన్వీనర్లు గోపాల్, మధు, వెంకటేశ్వర్‌రెడ్డి, మద్దిలేటి, శేఖర్, భాస్కర్, చిన్న లక్ష్మన్న, మోహన్‌బాబు, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



కె.నాగలాపురంలో అమ్మ వారి దర్శనానికి భారీగా వచ్చిన భక్తులు

గూడూరు రూరల్: కె.నాగలాపురంలోని గ్రామ దేవత శ్రీ సుంకులాపరమేశ్వరీదేవిని దర్శించుకునేందుకు మంగళవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. దేవర కార్యక్రమంలో భాగంగా అమ్మ వారికి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలు, భోనాలతో ఊరేగింపుగా తీసుకునివచ్చి సమర్పించారు. అనంతరం అమ్మవారి మొక్కుబడి కింద జాకెట్లు, చీరెలు, బియ్యంబాళ్ళ సమర్పించారు.

కార్మికులు ఐక్యంగా పోరాడాలి

పాణ్యం: కార్మిలకు ఐక్యమత్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి భాస్కర్ అన్నారు. మంగళవారం తమ్మరాజుపల్లెలో సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వాలు కార్మికులకు పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాల, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాకార్యక్రమంలో నాయకులు ప్రతాప్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మధు, సురేస్, విష్ణు కేశాలు, మద్దిలేటి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

గూడూరు: పట్టణంలో మంగళవారం సీఐటీయూ 53 వ ఆవిర్భావ దినోత్స వేడుకలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండాను పార్టీ మండల కార్యదర్శి మోహన్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల ఐఖ్యత పోరాటాల కోసం సీఐటీయూ పుట్టిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మధు, శాంతన్న, నాగరాజమ్మ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్



బాలాజీనగర్‌లో లబ్ధిదారురాలికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే

కర్నూలు (న్యూటౌన్): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని, పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తుందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ తెలిపారు. సంక్షేమ, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజల వద్దకే పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కర్నూలు నగరంలోని 39వ వార్డు బాలాజీనగర్‌లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. స్థానిక మహిళలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయ కన్వీనర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి గడప గడపనూ సందర్శించారు. నాలుగేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. అర్హతే మేరకు ప్రభుత్వ పథకాలు అందాయా... లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమస్యలపై ఆరా తీశారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవశకానికి నాంది పలికారని కొనియాడారు. లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక ఎల్లో మీడియా, చంద్రబాబు, లోకేష్ బాబు, దత్తపుత్రుడు విషం చిమ్ముతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సాంబ, సచివాలయ కన్వీనర్లు కరీం, ముజంమిల్, అనీష్, ఇస్మాయిల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

గడప గడప సమస్యలకు పరిష్కారం చూపాలి

కర్నూలు (న్యూటౌన్): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులకు సత్వరం పరిష్కారం చూపాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే నివాసంలో నాలుగు మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2,3వ తేదీ కర్నూలు మండలం నందనపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని అన్నారు. అలాగే ఈ నెల 5,6,7,8వ తేదీల్లో కోడుమూరు మండలం గోరంట్లలో, 9,10,12, 13వ తేదీల్లో ప్యాలకుర్తి గ్రామంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ నెల 14,15 సి బెళగల్ మండలం పల్‌దొడ్డి, కొండాపురం, 16,17,19,20వ తేదీల్లో గూడూరు మండలం చనుగొండ్ల గ్రామంలో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఈ నెల 21,22 జి శింగవరం గ్రామంలో, 23,24 ఆర్ కొంతలపాడు, 26,27 కోడుమూరు మండలం ముడుమలగుర్తి గ్రామంలో ఉంటుందని అన్నారు. ఆ తర్వాత ఈ నెల 28, 29, 30, జూలై 1,3,4 సి బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. సమావేశంలో ఎంపీడీఓలు ఎన్ భాస్కర్ నాయుడు, చంద్రశేఖర్, ఏసీ రాముడు, ఈఓఆర్‌డీ నాగమ్మ పాల్గొన్నారు.

పరిహారం ఇప్పించండి

కల్లూరు: గడివేముల మండలం గడిగరేవుల గ్రామానికి చెందిన వెంకట రమణ 1998 డీఎస్సీ ఎంటీఎస్(మెనిమమ్ టైం స్కేల్) ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. వెంకట రమణ ఆలూరు మండలం మొలగవల్లి ఎంపీపీఎస్ 18 రోజులు పని చేసి మే నెల 10న మరణించారు. 98 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఖాసీం, ఉపాధ్యక్షులు సి.రామకృష్ణలతో కలసి వెంకట రమణ కుమారుడు లేపాక్షి నాయుడు మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్ బీవై రామయ్యను కలసి ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంకట రమణ కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్ హామీ ఇచ్చారు.